# మహావృక్షం నేలకొరిగింది

శాస్త్రి రామచంద్రు



నెల్లూరు జిల్లా 'దేవరాయగూడెం' ప్రసిద్ధి చెందిన గ్రామం.సస్యశ్యామలమైన ఆ గ్రామమున అధిక సంపద వల్ల కొందరు సోమరిపోతులై గ్రామ కక్షలకు బీజము వేసిరి. మల్లిస్వామి సనాతన బ్రాహ్మణ కుటుంబీకుడు. సంప్రదాయకుడు. పురాణ ఇతిహాసములు ఔపోసన పట్టి జప సంధ్యా వార్చులకు 'ఒక క్రోసు' దూరములో ఉన్న 'పంచలింగాలకోన'కు వెళ్ళెడువారు. దారిన పులి, చిరుత, సింహము, భల్లుకాదులు వీరి కుటుంబమును పితృభావమున తలచి, జపములకు వెళ్ళిన స్వాముల కడకు ఆప్యాయతతో అరుదెంచి, మోకరిల్లెడివి. వాటి జూలు నెమరి,

ఆనందింప చేసెడివారు. ఆరువందల ఎకరాల భూస్వామి మల్లి స్వామికి వందలాది తెల్ల పశువులు, వందలకు పైబడి నల్ల పశువులు, సాధువైఖరి అవలంభించిన వన్య మృగాలు. మలి సతి అన్నపూర్ణ నిజంగా ఆకలిగా వున్న వారికి అన్నం పెట్టే తల్లి. వేకువనే ఆ ఊరి ప్రజలకు రెండు ఝాములపాటు ఉచిత పాలు మజ్జిగ దానము. బ్రహ్మణ కుటుంబాలకు ఆ రెండింటితో పాటు నెయ్యి, ఆవు పంచితాలు, పేదల పెళ్ళిళ్ళకు ఉచిత తాళి బొట్లు, వధూవరులకు పంచె, శాలువ, చీరలు, పసుపు కుంకుమలు. ఏ అతిథి అయినా ఆ ఊరికి వస్తే వీరింటి ఆతిథ్యము, షడ్రసోపేత భోజనాలు.

రూపాయి అంత ఎఱ్ఱని బొట్టు, చక్కని సౌష్టవము, పిరుదులను దాటిన నల్లని జడ చక్రాల వంటి కళ్ళు చూపరులకు మాతృదేవతగా కనపడుతారు. ఆమె నిరంతరము వారి సింహద్వారము ముంగిట ఉన్న అశ్వత్థ నారాయణ వృక్షము ఎదుట నిత్య దీపారాధన, నిత్య నైవేద్యములు జరిపించెడివారు. ఆ గ్రామంలోని ప్రతి వ్యక్తికీ వారి కుటుంబానికి అనుబంధం. మంచికి, న్యాయానికి, ఇతర దైనందిన సమస్యలకు వారే తీర్పరులు, ఓదార్పరులు. వారిల్లే అగ్రన్యాయస్థానము. ప్రక్క గ్రామాలన్నింటికీ న్యాయాధిపతి మల్లిస్వామియే. బ్రిటీషువారు ఆ ఊర్లో కచ్చేరి కోర్టు పెట్టి, పోలీసు స్టేషనును పెట్టి, కేసులు లేక ఎత్తువేశారు. మల్లయ్య ఆజనుబాహువు. చామన ఛాయ, విశాలమైన వక్షము, విశాల నేత్రాలు, వ్యాయామ అభ్యాస కారణంగా ప్రతి అంగము సౌష్ఠవంగా ఉంటుంది. కర్రసాము, కత్తి సాములో అందెవేసిన చేయి. అశ్వస్వారిలో అజేయుడు. రణ స్థలమున రంగ స్థలమున ఎదురులేని వీరుడు. ఆ కాలంలో, ఆ ఊరికి బస్సు వసతి, ఏ వాహన వసతి లేదు. ఆంధ్ర దేశానికే మొదటిగా టాక్టరు కొన్నది ఆ అయ్యవారే. గుర్రంపై వెళుతుంటే సాటి జనం వెనుక వస్తే, ఆనందంగా పట్టణం వెళ్ళి రావడం అక్కడక్కడా మజిలీలు, అందరితో కలసి, తరతమ భేదం లేకుండా, వన భోజనాలు. అయ్యవారికి ఆ రోజుల్లోనే వెయ్యిపుట్ల వరకు వరి ధాన్యం వుండేది. కల్లాల్లోనే తమ అభిమానులకు, అన్ని రకాల యాచకులకు, బుడబుక్కలోళ్ళకు, హరిదాసులు, యానాదులకు దళిత ప్రజానీకానికి, ఐదువందల పుట్ల వరకు దానం చేసి, తమ మనోవర్తికి వంద పుట్లు మాత్రమే ఉంచుకునేవారు. నిత్యకళ్యాణం పచ్చతోరణం. గ్రామములోని రామ శివాలయాలు వారి తరము వారు కట్టించినవే. ఆయా నిర్దిష్టసమయాలలో అనేక వేడుకలు జరిపేవారు. బలహీన జనాలకు జాతర్ల పేరిట అన్నదానములు జంతుబలులు జరిగేవి. అన్నీ ఖర్చులు అయ్యవారివే. రాయల రాజ్యం, రామ రాజ్యాల సమతుల్యపాలన ఉండేది.

రెడ్డి పిచ్చమ్మకి ఒకే కూతురు మంగతాయారు. పిచ్చెమ్మ పెనిమిటి, చిన్నతనములో పోయాడు. వంద ఎకరాల ఆసామియే. ఎట్లైతేనేమి, కూతుర్ని స్కూలు ఫైనలు వరకు చదివించింది. పురిటిలోనే తండ్రిని పోగొట్టుకున్న ఆమె, తల్లి పెంపకములోనూ సాంప్రదాయంగానే ఎదిగింది. ఎత్తుకు దగ్గ లావు, చక్కని రంగు, స్ఫుటమైన ముక్కు, విశాల నుదురు, మంచి కళ్ళు, కంద్రివాయ దగ్గర మునీంద్ర రెడ్డి కొడుకు రవీంద్ర రెడ్డి ఆ కాలంలోనే బి.ఎ. వరకు చదివాడు. తన సోషలిస్టు అనే భావన తనకుంది, సామాన్య రైతు కుటుంబమైనా సాంప్రదాయ కుటుంబమే. మల్లిస్వామి ఆ సంబంధం బాగుందని నిశ్చయ తాంబూలాలు ఇచ్చి పుచ్చుకున్నారు. పెళ్ళి పెద్ద అయ్యవారు ఆకాశమంత పందిళ్ళు వేయించి, అతి వైభవంగా పెళ్ళి జరిపించారు. ఇల్లరికం ఖరారయ్యింది. దేవరాయగూడెంలోనే మకాం. ప్రతి సలహా ప్రతి సేద్యము, కొరముట్లు అయ్యవారివే. అణుకువ మెళకువ ప్రదర్శించే రెడ్డిని చూసి, ముచ్చటపడే వారు అయ్యవారు.


**తేడా**

చేతుల్తో నాటిందే కాదు
గాలి కెగిరొచ్చి పడ్డ
విత్తూ
మొలిచి పెరిగి
కొమ్మలు రెమ్మలేసి
పుష్పించి పిందెలేసి
కాయలు పండ్లయి
కడుపు నింపుతుంది
నీడనిచ్చి
పుట్టినందుకు ఖచ్చితంగా
చెట్టు!
కాని - నవమాసాలు మోసి
కని అల్లారు ముద్దుతో పెంచగా
చెట్టంత ఎదిగి
చేతికందొచ్చిన
పుత్రరత్నం
జన్మ నెత్తినందుకు
పని కొస్తాడో
'పనికి మాలిన' వాడవుతాడో
లేనే లేదు గ్యారంటీ!

**- మాధవరపు కృష్ణ**

కాలం సాఫీగానే సాగుతోంది. పదేళ్ళు గడిచాయి. మామూలు ఆచారంగా ఎరువు తోలకపు బండ్లు కట్టమని, దండోరా వేయించారు. రెడ్డి ఉలిక్కిపడ్డాడు. మనస్సులో అయ్యవారు రాజ్యాంగేతర శక్తియా? నియంతా? హిట్లరా? 'దండోరా' వేసే అధికారము ఎవరిచ్చారు? మరీ అతనికి ఈర్ష పెరుగుతోంది. 'సోషలిస్టు' భావాలు తిరిగి బీజమెత్తుకున్నాయి. అయ్యవారి వైభవానికి తట్టుకోలేకున్నాడు. ఆ రోజంతా నిద్ర పట్టలేదు. దండోరా వేయడము అప్రజాస్వామికము. చాలా పెద్ద ప్రజాస్వామిక వాది అయినట్లు పళ్ళు కొరుకుతున్నాడు. పీడ కలలు. అయ్యవారు రాక్షసుడై తన గొంతు పట్టుకున్నట్లు, తాను పిశాచియై ఎదుర్కొన్నట్లు కల. భార్యను కొట్టబోతున్నాడు. అత్తను తిట్టబోతున్నాడు. అల్లుని విపరీత తీరుకు వారు అవాక్కు అవుతున్నారు. స్వంత ఊరికి పోయి నాయనతో మొర పెట్టుకున్నాడు. అయ్యవారు మంచి మనసున్న వాడయా! నీ కెంతో సహకారి, జగడాలెందుకు? సర్దుకో తండ్రి, చిన్ననాటి పోకిరీతనము రౌడీయిజం రవీంద్రకు మాటిమాటికీ కనపడుచున్నాయి. 'టీచర్ల'ను బెదిరించిన తీరు కళ్ళకు కట్టినట్లు మెదులుతున్నాయి. అయ్యవారు ఎంతనే అహంభావము వెంటాడుతున్నది. రెండు వందలకు పైగా రెండెడ్ల బండ్లు, వృషభాలకు కట్టిన గజ్జల సవ్వళ్ళు, పిల్లల అరుపులు ఊరివారికి ఆనందం చేస్తున్నాయి. వనభోజనాలు, సంతర్పణలు, వడలు, పాయసాలు జరుగుతున్నాయి. ప్రతి ఏరువాక సీజనుల్లో వీటితో పాటు సౌష్టవ పోటీలు, కబాడీలు, ఇతరత్రాలు మామూలే. రవీంద్రరెడ్డి తీరు మారలేదు. అయ్యవారిపై కలత చెందిన ఆలీసాయిబు (వీరి కుటుంబ తగాదాలు న్యాయంగా తీర్పు చెప్తే ఇతనికి నచ్చలేదు) రుసరుసలాడారు. అటువంటి అన్యాయస్తులు ఒక పదిమంది రెడ్డికి తోడయ్యారు. అయ్యవారు ఈ విషయాన్ని తేలికగా తీసుకున్నారు. గతంలో మాదిరిగానే స్వతంత్రంగా ఒరే అని పలకరిస్తున్నారు. అమ్మాయి పెళ్ళికి రెడ్డి ఒక పాతిక ఎకరాలు అమ్మి కట్నం కానుకలకు ఖర్చు చేశాడు. ఆడంబరంగానే పెళ్ళి చేశాడు. తన గ్రూపుకి ప్రత్యేక మర్యాదలు చేశాడు. అయ్యవార్ని చూసీ చూడనట్లున్నాడు. ఆయనకు కలుక్కుమంది. రెడ్డి వాలకము చూస్తే, కయ్యానికి దిగేటట్లున్నాడు. గతంలో అధర్మంగా ప్రవర్తించిన మాజీ ఎం.ఎల్.ఏ. మంజారెడ్డిని వ్యతిరేకించి మల్లు కొండయ్యను గెలిపించాడు అయ్యవారు. మాజీ మంజా రెడ్డికి రాష్ట్రస్థాయిలో పలుకుబడి సంపాదించాడు. ఈ విషయము రవీంద్ర రెడ్డి


మెదడులో తళుక్కుమని మెరిసింది. అదనుకోసం కవిపెట్టుకుని వున్న మంజారెడ్డి, అయ్యవారి పొగరు అణచాలని రవిని బలపరిచాడు. కాలం గడుస్తోంది. అన్నపూర్ణమ్మ పూజలు అశ్వత్థనారాయణ చెట్టు కింద సాగుతూనే ఉన్నాయి. అన్నదానము, దాహదానము కుంటుపడటం లేదు. 'మర్యాదకాదు' మా చేలో పడి, కరుకుకు వచ్చిన వరిపొలాన్ని అయ్యవారి పశువులు పాడు చేశాయి. జాగ్రత్త అని చెప్పు మీ అయ్యవారికి అన్నాడు రవీంద్ర. ఉలిక్కిపడ్డాడు పాలేరు హనుమయ్య. ఎంత ధైర్యము వచ్చింది, ఊరుకాని ఊరువాడు, వీడికి ఇంత బ్యాక్‌గ్రౌండ్ ఎలా వచ్చింది. వీడికి ముసలము వచ్చినట్లే మనసులో అనుకున్నాడు. ఇల్లరికం గిల్లరికం వదిలిపోద్ది. అయ్యవారితో సూక్ష్మంగా చెప్పాడు హనుమయ్య. నెల గడిచింది. సమాధానము లేదు. ఉడికిపోతున్నాడు రెడ్డి. తానే స్వయంగా తన చేనులోని అయ్యవారి పశువులను తోలి, కేకలు వేసుకుంటూ పంచాయితీ రచ్చకు తోలుకుని వచ్చాడు. పేరు పెట్టి తిట్టకుండా. అయ్యవారు రచ్చమీద కూర్చుని ఉన్నాడు. ఏమయ్యా మీ పశువులకు అడ్డూ ఆదుపు లేదా? మీకొక న్యాయము మాకొక న్యాయమా? అంటూ, కండువాతో రచ్చమట్టి విదలకొట్టి కూర్చున్నాడు. రంతు, భీమయ్య, పేరిగాడు, సుబ్బయ్య, సుందరయ్య, హేమంతుడు ఏందేంది? మర్యాదలేని పెద్దమనిషివి అని నిలదీశారు. అయ్యవారు కావాలనే మాకయ్యలోనికి పశువులను తోలాడు. లేదబ్బయా, నేను మా పశువులను గట్టిగా కట్టడి చేశాను. అయ్యవారు బిగ్గరగా అన్నాడు. హనుమయ్య పోలుగాడు పరుగెత్తుకుంటూ వస్తున్నారు. రెడ్డిని ఆడనే ఉండమన్నట్లు సైగ చేస్తూ. స్వామీ స్వామీ, రెడ్డి అబద్ధాలు చెప్తున్నాడు. మేము స్వయాన చూశాము అయ్యగారి పశువులని తన కయ్యల్లో రెడ్డి స్వయానా తోలాడు. సత్య ప్రమాణికంగా అంటూ ఒకేసారి తలలమీద చేతులు పెట్టుకున్నారు. అయ్యవారిపై అపనిందలా? ఏ ఊరినుంచి వచ్చావు. ఈడ ఎలగ బెడుతున్నావు. అన్నారు రచ్చపెద్దలు. రెడ్డి ఒంటరి అయ్యాడు. నంగిగా మాట్లాడుతూ జారుకున్నాడు. అవమానాన్ని తట్టుకోలేక పోతున్నాడు. మంజా రెడ్డిని ఆ రాత్రే కలిశాడు. ఊగిపోతున్నాడు అవమానానికి. మళ్ళీ గుసగుసలు. కంద్రివాయి నుండి యాభైమంది కిరాయి గుండాలను పోగుచేసి, దేవరాయ గూడెం చేర్చాడు. ఇన్‌ఫర్‌మేషన్ అయ్యవారికి అందింది. ఏ పాపము ఎరుగని ఆవు పశువులను బాదుతున్నారు కిరాయి గూండాలు. అయ్యవారిని రెచ్చకొట్టెదానికి. అయ్యవారు 'సైలెంటు'గానే ఉన్నారు. ఊరిజనము ముప్పాతిక పైన అయ్యవారింట చేరారు. ఆవల పక్షం కత్తులు, కఠారులు పూని జబ్బలు చరుస్తున్నారు. అయ్యవారికి పాలుపోవడంలేదు. ఆ ముఠాలోని ఒకడు 'ఈటె'తో ఆవును పొడిచాడు. అయ్యవారు ఆగ్రహోదగ్ధుడయ్యారు. వారి కుటుంబ సంప్రదాయకంగా రావి చెట్టుని పూజించి, ఖడ్గపూజ చేశారు. అన్నపూర్ణమ్మ అయ్యవారి నొసట వీర తిలకం దిద్దింది. అయ్యవారు గుర్రమెక్కారు. జనమంతా అయ్యవారివైపు కిరాయి జనం రెడ్డి తట్టు. హోరాహోరీ పోరాటము జరుగుతున్నది. మంజారెడ్డి తరపున వచ్చిన కిరాయి గూండాలు రెడ్డి పక్షాన చేరుతున్నారు. మగ జనంతోపాటు ఆడవారు మిరప్పొడి, రోకళ్ళు రెడీ చేశారు. గుర్రం మీద అయ్యవారు కదం తొక్కుతున్నారు. ఆవలి పక్షంలో ఏడు మంది హతులయ్యారు. రెడ్డి చల్లగా తన ఊరికి తన వారితో పరారయ్యాడు. గ్రామము నిర్జనమయ్యింది. ఊరు వల్లకాడయ్యింది. స్వపక్షంలోనూ కొందరికి గాయాలయ్యాయి. ఎప్పుడూ రాని పోలీసోళ్ళు వచ్చి, 144వ సెక్షను పెట్టారు. అయ్యవార్ని అరెస్టు చేసేదానికి రంగం సిద్ధం చేశారు. వచ్చింది ఒక్క ఎస్సై పదిమంది కానిస్టేబుళ్ళు. ఊరంతా కర్రలు రోకళ్ళు మిరప్పొడి. డి.ఎస్.పిగారికి ఎస్.ఐ 'మెసేజ్' ఇచ్చాడు పరిస్థితి తన చేయిజారిపోయిందని. ఒక బెటాలియన్ డి.ఎస్.పి.తోపాటు దిగింది. ఆయనకు అయ్యవార్ని చూడాలనిపించింది. జనం కదలనీయలేదు. అయ్యవారి జోలికివస్తేవ ఖబడ్దార్ ముక్త కంఠంతో జనం అన్నారు. డి.ఎస్.పి. రచ్చబండ ఎక్కి, మైకులో చెప్తున్నాడు. మీ అయ్యగారికి చీమంత బాధ కలుగనీయము ముఖ్యమంత్రి నుండి 'మెసేజ్' వచ్చింది. మా కుత్తికల మీదకు వస్తుంది. మా అందరి ఉద్యోగాలూ పోతాయి. దేవుణ్ణి తీసుకుని పోయినట్లు తీసుకుని పోతాము. సంకెళ్ళు వేయము. సరే, ఊ జాగ్రత్త అన్నారు. 20 ట్రాక్టర్లు, 20 జీపుల్లో జనం పోలీసువ్యాను వెనక నడిచాయి. డి.ఎస్.పి. స్వయాన అయ్యవారికి నమస్కారము చేసి, అతనిలో అల్లూరి సీతారామరాజును



**ఆడదంటే అలుసా?**

"ఎవరెన్ని సంస్కరణలు చేసినా, ఎవరెన్ని లెక్చర్లు దంచినా స్త్రీ జీవితం చిన్నతనం నుండీ ముసలయినంత వరకు మోసపోతూనే వుంటుంది. ఇందుకు ఎవరు బాధ్యులు అంటే ఎవరూకాదు. వ్యవస్థ, సమాజం లాంటి పెద్ద పెద్ద పదాలు వద్దుగాని, ఆడదాని బలహీనతే ప్రధానమయిన బాధ్యత వహిస్తుంది" అంటోంది సిన్సియర్‌గా రవీనా.

*(అందుకేనేమో అరిటాకు జీవితం అంటారు)*



చూశాడు. అంతటి ఆదరాభిమానాలు సంపాదించిన వారిని అభినందించాడు. న్యాయమూర్తి ఎదుట బెయిలు మంజూరు చేయించుకుని, ఇంటికి పంపించారు. కోర్టు వాయిదాలు వందదాకా పడ్డాయి. పదిమంది లాయర్లు ప్రతి వాయిదాకు వందలాది మంది రావడం భోజనాలు, లాయర్ల ఫీజులు. రవీంద్ర రరెడ్డి పొలము బీడు పడింది. సేద్యము చేసే నాధుడే లేడు. తన తరపున వచ్చి చనిపోయిన కిరాయిహంతకుల కుటుంబాలకు బాగా డబ్బు ఇవ్వవలసి వచ్చింది. దేవరాయగూడెంలో పది ఎకరాలు మాత్రమే మిగిలింది. తనుండే ఊరిలో గౌరవము సన్నగిల్లింది. సంసారము గడవడం కష్టమౌతోంది. అయ్యవారికి అనుకూలంగా ఉంటే, బాగుండేదని మనస్సు చెప్పింది. అయినా కక్షమాత్రం పోలేదు. మంజారెడ్డి అగ్నికి అజ్యం పోస్తున్నాడు. ఒక లక్షరూపాయలు అప్పు ఇప్పించాడు. సంకెటపల్లికి గ్రామ మునసబు మంగారెడ్డి, నెంబరు వన్ లిటికెంటు. మంజారెడ్డి రవీంద్రరెడ్డిని అచ్చటకు పంపాడు. సంకట పల్లెలో అయ్యవారి సేద్యం చేసే పాలేరు కాలీషాను పిలిపించాడు. ఇరవై వేలిచ్చి, నీకూతిరి పెళ్ళి దర్జాగా చేయి ఈ సొమ్ము తిరిగి ఇవ్వపన్లేదు. వద్దండీ రెడ్డిగార్లు, మా అయ్యగారిని ఎంత అడిగితే అంత ఇస్తాడు. వార్కి ద్రోహము చేసి నేనుండలేను. నువ్వు అయ్యగారి పొలాలని ముప్పై ఏళ్ళుగా కౌవులకు చేస్తున్నావు. నీకా పొలము సొంతము అయ్యేటట్లు మంత్రి ద్వారా తాసిల్దారు గారికి ఫోను చేయించి, పట్టా పాసుపుస్తకము అనుభవదారుని సర్టిఫికేటు నీ పేర ఇప్పిస్తాము. కాలేషాకు దుర్బుద్ధి పుట్టింది. కుట్ర అయ్యవారి దరి చేరింది. కాలేషాకు కబురంపాడు. రాలేదు. వాడు కోరితే నేనే పొలము రిజిష్టరు చేయించేవాడను కదా' కాలేషా బంధువులతో అన్నాడు. ఆమాట కాలేషాకు అందింది. బూబమ్మ నోరుకొట్టుకుని ఏడ్చింది. కాలేషా కూడా కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు. అయితే స్వార్థము అడ్డు వచ్చింది. మనసు రాయి చేసుకున్నాడు. అయ్యవారు మర్యాద పూర్వకముగా రెడ్లకు కబురంపాడు. జవాబు లేదు. అయ్యవారిని సర్వనాశనము చేయాలని రెడ్ల పట్టు. ఆయనుంటె వారికి సంఘగౌరవము రాదు. అనుకునే వాళ్ళే ఉండరు. రాజకీయ దుర్భిక్షము వదలదు. నీకు సత్తా వుంటే మా వూరికి వచ్చి పొలము, స్వాధీనము చేసుకొనమని రెడ్లనుండి సవాళ్ళు వచ్చాయి. అయ్యవారు గ్రామ ప్రజలతో సభ పెట్టాడు. దుర్బుద్ధి రెడ్లతో చేరిన సంకటపల్లి గ్రామస్తులను రెడ్లను దండించాలని బుద్ధి చెప్పాలని తీర్మానించారు. యధావిధిగా అశ్వత్థపూజ, ఆయుధపూజ జరిగాయి. తెల్ల ఆశ్వముతో అయ్యవారు, ట్రాక్టర్లతో ఆ ఊరి జనము. దారి పొడవునా ప్రక్క గ్రామాల వారు కొందరు చోద్యము చూస్తుంటే, మరికొందరు అయ్యవారికి రక్త తిలకాలు దిద్దారు. మాజీ ఎం.ఎల్.ఎ మంజారెడ్డి సంకటపల్లి మునసబ్బు మంగారెడ్డి, రవీంద్రరెడ్ల కూటమి, కడప నుండి వందమంది కిరాయి హంతకులను వేలాది నాటు బాంబులను తెప్పించారు. వారికి పాతిక పొట్టేళ్ళ విందు. ఇరు పక్షాల యుద్ధము జరుగుతున్నది. ఆవలి పక్షమునుండే దొంగచాటుగా నాటు బాంబులు వచ్చి పడుతున్నాయి. ఊరంతా అరుణారుణమయ్యింది. కడప గూండాలు అయ్యవారి పక్షం వారిని ఐదు మందిని దొంగచాటుగా చంపారు. ధర్మయుద్ధము అనుసరించే అయ్యవారికి దొంగ దెబ్బ అర్థంకాలేదు. అయినప్పటికీ విపక్షపక్షాన వందమందికి పైగా బలమైన గాయాలయ్యాయి. ఎస్.పి.గారు ఐదు వందల మంది బలగముతో అధునాతన రైఫిళ్ళతో దిగి ఫైరార్డరు ఇచ్చాడు. అందరూ పరారయ్యారు. అయ్యవార్ని వారి ఆంతరంగికులని కొందరిని అరెస్టు చేశారు. ఎస్.పిగారికి ముఖ్యమంత్రి నుండి మెసేజ్ మాజీ ఎం.ఎల్.ఎ వర్గానికి సపోర్టు చేయమని. ఎస్.పి.గారికి మనసు అంగీకరించలేదు. అయ్యవారి పక్షాన న్యాయముందని ఖరాఖండితముగా తిరిగి మెసేజ్ పంపారు. జన సపోర్టుకు వీడియో క్యాసెట్లు కూడా పంపారు. సామూహిక జరిమానాలు ఇరుగ్రామాల వారికీ వేశారు వేలాది రూపాయలు. ఆర్థికంగా రెండు గ్రామాలు దెబ్బతిన్నాయి. ఇరు గ్రామాల నాయకులను పోలీసుశాఖ గ్రామ బహిష్కరణ చేసింది. అన్నపూర్ణమ్మ అశ్వత్థనారాయణ పూజలు మానటంలేదు. అయ్యవారు నెల్లూరులో మకాం పెట్టారు. ఆరోగ్యం బాగా దెబ్బతింది. సమస్యలతో పాటు, పదేళ్ళగా ఉన్న షుగరు ఆరు వందలకు పెరిగింది. గాయాలు మానడంలేదు. మాయని గాయాలు పెరుగుతున్నాయి. ఎక్స్‌పర్టస్ తనిఖీ చేస్తున్నారు. మోకాలు వరకు తీయనిదే చనిపోతారని తేల్చి చెప్పారు. ఊరు దగ్గర ఎడదెగకుండా పూజలు. మల్లిగారు మదన పడుతున్నారు. తెల్లవారి కాలు తీస్తారు. ఎంత అవమానము? ఇంత బ్రతుకు బ్రతికి అంత అన్యాయపు చావా? అవిటివానిగా బ్రతకవలెనా? అవిటివానిగా చావడమా? శివనామ స్తోత్రము ఆ రాత్రంతా, కుండలీని మేల్కొలిపి, కల్పతరువు వాలినట్లు శివైక్యము పొందారు అయ్యవారు. సరిగ్గా అదే సమయానికి తన ఊర్లోని తరతరాల మహావృక్షం, అశ్వత్థనారాయణుని, మహావృక్షము నేలకొరిగింది మహాశ్చర్యముగా. మల్లిస్వామి మరణం ఆ గ్రామ ప్రజలకు తీవ్ర మనస్తాపము కలిగించింది. చాలా కాలానికి కూడా వారు కోలుకోలేదు. భర్త ఉత్తర క్రియల నాడే అన్నపూర్ణమ్మ భర్తలో ఐక్యమయ్యింది. రవీంద్ర రెడ్డి సర్వమూ కోల్పోయి స్వంత ఊరునుండి తరిమించుకుని, అత్తఇంటికి చేరాడు. విపరీతమైన పశ్చాత్తాపానికి గురై, పరమార్థము ఎరిగి మహావృక్షము కూలిన చోట అశ్వత్థ రావి మొక్కను నాటాడు. ప్రజలు ఆ గ్రామానికి, మల్లికార్జున దేవరాయగూడెంగా పేరు మార్చారు. అయ్య అమ్మ శిలలు ప్రతిష్టించి ఆరాధించారు. రాజకీయాలు వదలి మల్లిస్వామి సంతతి హైదరాబాదులో చేరి, వ్యాపార రంగంలో స్థిరపడ్డారు. ❃

